# మనిషి మహాత్మ్యం



—అవసరాల నారాయణరావు

"జన్మలో... ఏ పెళ్ళాన్నీ మొగుణ్ణి సాగనంపటానికి రైలు స్టేషన్‌కు రానీయ కూడదు!"

అర్ధాంగి అనే ఆడ స్త్రీల నందరినీ టోకున శాపనార్థాలు పెట్టేశాడు అవధానులుగారు.

'మొగుడు వూరు వెళ్తూంటే, ప్రేమాభిమానాలున్న ఏ పెళ్ళాం సాగనంపటానికి రైలుస్టేషన్‌కు వెళ్ళదు చెప్పండి?'

నేను ఢిల్లీ వెళ్తూంటే, వద్దని ఎన్నిసార్లు వారించినా వినిపించుకోకుండగా, మా ఆవిడ సికిందరాబాద్ స్టేషన్‌కు వచ్చింది.

"ప్యాంట్రీ కార్‌లో భోజనం గురించి, టి.వి.లో ఏదో బ్రహ్మాండంగా చూపిస్తున్నాడని నమ్మి మోసపోకండి! మనం చెల్లించే సొమ్ములో సగం విలువ కూడా వుండదు సరికదా, నోట్లో పెట్టుకోలేం. అందువేత ఆకలేసినప్పుడల్లా యివి తింటూండండి!" అంటూ కేజీ ద్రాక్షపళ్ళూ, రెండు డజన్ల సంత్రాలూ, డజను అరటిపళ్ళూ యిలా ఏవేవో ప్లాట్ ఫారం మీద కొని నా సీట్లో పడేసేది. రైలు కదులుతూంటే కూడా కూడా పరుగెత్తుకుంటూ వచ్చి, "ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి... వెళ్ళగానే క్షేమంగా చేరినట్లు ఉత్తరం వ్రాయండి!" యిలా ఎంతో ఆప్యాయంగా ఎన్నో అప్పగింతలు చెప్పేది.

ఆ ఆప్యాయతలోని తేనెను ఆస్వాదించ గలిగే అదృష్టం ఎంత మందికి వుంటుంది చెప్పండి!

ఒకసారి నా ఎదురుగా వున్న బెర్తు మీద ఓ నడి వయసు యువకుడు కూర్చున్నాడు కిటికీ దగ్గరగా. కిటికీకి అవతలి ప్రక్కన ప్లాట్ ఫారం మీద నుంచొని, వూచల మీద మొహం ఆనించి, ఓ సారి అటూ, యిటూ చూసి, హీనస్వరంతో, ఇదిగో! అయిదురోజుల పని, రెండురోజుల్లో ముగించేసుకు వచ్చెయ్యండి. పగలు ఆ పనితోటి, యీ పని తోటి ఎలాగో అలా గడిచిపోతుంది. కాని, రాత్రి నా వల్ల కాదు". అంటూ బుంగమూతి పెట్టి, మొగుడి కంట్లోకి ఓరగా చూసి, అతగాడి చేతిని అదిమిపట్టుకుంది.

ఆ క్షణంలో ఆ పడుచు జంట అనుభవించిన ఆనందానుభూతి, ఆ పడుచుది స్టేషనుకు సాగనంపటానికి రాక పోతే లభించేదా చెప్పండి!?

మరో విషయం చెప్పాలంటే....మా వూరి అవధాన్లుగారు కొంచెం మందమతి.

"ఎందుకైనా మంచిది, బ్రీఫ్ కేస్ తలకింద పెట్టుకు పడుకోండి!"

కాచిగూడ రైలు స్టేషన్‌లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ బయలుదేరటానికి సిద్ధంగా వుండగా, ఒకటికి రెండు సార్లు హెచ్చరించిందావిడ.

అదీ ఆ యిల్లాలు చేసిన నేరం!

అదేమిటోగాని, మొగుడని పెంచుకునే ప్రతి మగ వెధవకీ యిదో పెద్ద రోగమై పోయింది.

చీటికి మాటికీ, అయిందానికీ, కానిదానికీ, న్యాయం వున్నా లేక పోయినా, కట్టుకున్న పెళ్ళాం మీద చిందులు త్రొక్కటం, ఆడిపోసుకోవటం. ఒక జన్మ హక్కులా అయిపోయింది.

నన్ను మినహాయించుకోలేదు. దయచేసి పాఠకులు నా మీద ఆగ్రహించకండి!

'ఆడది మినహా మగాడు సున్న!' అన్న నగ్న సత్యాన్ని తెలుసుకునే దాకా మగాడెందుకూ పనికిరాడు!

మా ప్రక్కింట్లో కుటుంబరావ్ వున్నాడు. వాడు వట్టి ఖర్చు మనిషి. వచ్చిన జీతం అంతా మొదటి వారంలోనే ఖతమ్.

"వదినెగారూ! కాస్త కాఫీపొడి వుంటే బదులివ్వరూ, తెప్పించగానే యిచ్చేస్తాను".

ఇంకో గంట పోయాక యిన్ని ఎండు మిరపకాయలు.

ఇంకొంచెం సేపు పోయాక యిన్ని వెల్లుల్లి పాయలు.

ఇలా ఒకటికాదు. మిగతా మూడు వారాలూ ఆమెకిదేపని.

వచ్చేటప్పుడు సగం చచ్చి వచ్చేది. వెళ్ళిపోయే టప్పుడు మిగతా సగం చచ్చి వెళ్ళిపోయేది ఆ యిల్లాలు.

అలాంటి వెధవని కట్టుకున్నాక ఏం చేస్తుంది, చస్తుందా? అప్పో సొప్పో చేసి రోజులు ఎలాగో అలా వెళ్ళమార్చాలా?

ఇలా అయిదారు నెలలు గడిచాయ్.

"ఏమిటే... యీ మధ్య కుటుంబరావుగాడి భార్య అప్పులకు రావటం బంద్ చేసేసింది? మొన్న మొన్నటి దాకా రోజుకి కనీసం అయిదారు సార్లయినా అప్పుకొచ్చేది కదా?" ఆశ్చర్యంగా అడిగాను మా ఆవిణ్ణి ఓ రోజున.

"అదే నాకూ అర్థం కావటం లేదండి పాపం ఎలా మేనేజ్ చేస్తోందో ఏమో విసుగెత్తి వేసారి పోయి, వున్న దాంట్లో గడుపుకుంటుందేమో"

ఇంకో ఆర్నెలలు గడిచాయ్.

ఇంటి నిండా బోలెడు స్టెయిన్ లెస్ స్టీలు సామాన్లు!

మరో ఆర్నెల్లు గడిచాయ్.

ఆల్విన్ ఫ్రిజ్!!

మరో ఆర్నెల్లు.

ఎయిర్ కూలర్!!!

"ఏమిట్రా కుటుంబరావ్! యింతలోనే మీ యింట్లో యింత మార్పు!?" ఆశ్చర్యంగా అడిగేశాను వుండ బట్టలేక.

"ఏముందిరా బ్రదర్! నా ఖర్చుని ఒక అదుపులో పెట్టి, నన్ను తీర్చిదిద్దిన నా దేవత చలువ! జీతం రాంగానే తె

మా ఆవిడ చేతిలో ?యటం నేర్చుకున్నాను. చీటి క? సుమీత్ కొంది. వాయిదాల పద్ధతి ?ద ఫ్రిజ్ కొంది. యింకో చీటి ఏదో క?స్తి కూలర్ కొంది. ఇలా ఏదో త? ?ాలుపడి, యింటికీ, సంసారానికి కావ?సిన వన్నీ అమర్చుకుంటోంది. నిజ?గా ఆడది మగాడికి ఒక దీవనరా!"

నేను ఆశ్చర్యపోయాను.

అలా మగాడికి దీవన? అయిన ఆడదాన్ని అలా శాపనార్థాలు ?ట్టటానికి అవధానులు గారికి నోరెలా వ?్రిందో నా కర్థం కాలేదు.

* * *

"అమ్మా! అమ్మా!" భారంగా మూలుగుతోంది రేవతి.


"తగ్గిపోతుంది తల్లీ! కొ?ెం ఓపిక పట్టు.... మళ్ళీ మామూలు మనిషివై పోతావ్!" ఎముకుల గూడ?లా వున్న రేవతి గొంతు దాకా దుప్పటి ?పైకి లాగి కప్పుతూ అంది అవధాను?రి భార్య అండాళ్ళమ్మగారు.

"ఏమో నమ్మా!....నాక నమ్మకం లేదు. ఈ బాధ భరించలేక ?ి?తున్నాను. ఇంత విషం యిచ్చి పుణ్య? కట్టుకో అమ్మా!" రేవతి ??క్కుతూ మూలుగుతూ అంది.

"అంత మాట అనకు ?ల్లీ! యీ సారి ఆ ఏడు కొండల వాడు ?ప్పకుండా చల్లగా చూస్తాడు... క్రిందటి సారి నీకు నయం కాంగానే, పదండి ?కొండకెళ్ళి వచ్చేద్దాం అని పదే పదే ?త్తి నోరూ బాదుకున్నాను. మీ నాన్న వింటేనా? ఇదిగో వెళ్దాం, అదిగో వెళ్దా? అంటూ తాత్సారం చేశారు. స్వామివా?కి ఆగ్రహం వచ్చింది. మళ్ళీ కష్టాల్లో మ?ంచేశాడు". అండాళ్ళమ్మ గారి స్వరం గా?దికమైంది.

"ఏం నయమవుతుందో ఏమోకాని, పిరుదులు మీంచి మోకాళ్ళ దాకా నల్ల త్రాచులా నిగనిగలాడుతూ, ప?పుగ్గా, నాకు గర్వ కారణంగా వుండే ముచ?టైన జడ కాస్తా పోయి నున్నటి గుండు ?గిలింది!"

"అపచారం తల్లీ, అపచా?ం. అంత మాటనకు. క్రిందటి సారి ?కు జబ్బు చేసినప్పుడు నీ తల నీలాలు ?ర్పిస్తామని ఆ స్వామికి మొక్కుకున్నా?. కాని ఆ మొక్కు తీర్చలేదు. అందుకే మళ్ళీ యీ పరీక్ష. ఇంక ఉపేక్షిస్తే, నీ ప్రాణానికే ఎక్కడ ముప్పు వస్తుందోనని, ఆ ఏడుకొండల వాడికి క్షమార్పణ చెప్పుకుంటూ యిలా చేశాం."



ఉదయంతొమ్మిదిన్నరఅవుతోంది.

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ తిరుపతి స్టేషన్ లో ఆగింది.

ప్యాసింజర్లంతా బిల బిల మంటూ దిగి, ఎవరిదారిన వాళ్ళు పోతున్నారు.

బండి అంతా ఖాళీ అయిపోయింది.

కంపార్టుమెంట్లు వూడ్చటానికని, స్వీపర్ చీపురు కట్ట చేత్తో పట్టుకుని పెట్టెలోకి ఎక్కాడు.

ఎక్కడో బెర్తు మీంచి పెద్దగా గుర్రు వినిపిస్తోంది.

వెళ్ళి చూశాడు.

ఓ ఛాందస బ్రాహ్మడు. నుదురు మీద మూడు వేళ్ళ వెడల్పున వీభూది పట్లు. భృకుటిన మంచి గంధం బొట్టు. మెళ్ళో రుద్రాక్షమాల. అవధానులుగారు.

"అయ్యా! శాస్త్రులుగారూ!... తిరుపతొచ్చేసింది. దిగండి, దిగండి!"

ఉలిక్కిపడి లేచాడు అవధానులుగారు.

**కథలు వ్రాయడం ఎలా?**

* రచయితకు, ముఖ్యంగా కథా రచయితకు ప్రజలతోటి, వారి జీవన విధానంతోటి దగ్గర సంబంధం ఉండడం అవసరమనుకుంటాను.

—రావూరి భరద్వాజ.

శార్వరి సంకలనం నుంచి

నిద్రమత్తులో యింకా తూగుతున్నాడు.

"ఏందయ్యో, రాత్రి మందు కొట్టినావా? లేక నిద్ర మాత్రలు మింగినావా?"

కళ్ళు నులుముకుని, చుట్టూ ఓసారి కలయ చూశాడు.

"నా బ్రీఫ్ కేస్!... నా బ్రీఫ్ కేస్... బాబోయ్ నా బ్రీఫ్ కేస్!" గుండెలు బాదుకుంటున్నాడు అవధానులుగారు. ఉత్తరీయంతో కళ్ళొత్తుకుంటున్నాడు. జుర్రున ముక్కు చీదుకుంటున్నాడు మధ్య మధ్యన. ఏదో భయంతో ముచ్చెమటలు పోసేశాయ్. ఇంటి దగ్గర చావు బ్రతుకుల్లో వున్న రేవతి మనసులో మెదిలింది. నోట మాటరాలేదు. కాళ్ళూ చేతులూ ఆడలేదు.

"ప్యాసింజర్లు, ఆపరేషన్ థియేటర్లో మత్తు మందిచ్చిన పేషెంట్లలా మొద్దు నిద్ర పోతుంటుంటే, లగేజీ జాలో లేడిపిల్లలా ఛెంగ్ ఛెంగ్న ఎగిరి గంతులేసుకుంటూ పోతాదని తెలవదూ!?" ఎత్తి పొడిచాడు స్వీపర్.

"ఇప్పుడేం చెయ్యటం?... నా తల్లి ప్రాణానికే ముప్పు వస్తుంది." భయ కంపితుడయ్యాడు అవధానులుగారు. ఏమీ తోచక నిశ్చేష్టుడై, నిర్వీర్యంగా నించుండి పోయాడు.

"అలా బొమ్మలా నిలబడిపోయి చూస్తావేందయ్యా? ఎల్లి, స్టేషన్ లో పోలీసుకు కంప్లైయింట్ యియ్యి! నప్పున ఎల్లు!" హెచ్చరించాడు స్వీపర్.

రాగి పంచపాత్ర, ద్ధరిణి అరివాణము, అంగవస్త్రమూ వు చేతి సంచీని చంకన తగిలించుకు ్నడు. దిగాలుగా నేల చూపులు చూసుకు ంటూ, అడుగులో అడుగులు వేసుకుంటూ పోలీస్ స్టేషన్ వైపు దారి తీశాడు.

స్టేషన్లో ఎదురుగా కుర్చీల పీక్ క్యాప్ పెట్టుకుని ఖాకీ యూనిఫ రంలో యస్సైయ్ కూర్చున్నాడు.

లోపల అడుగుపెడుతూనే, భోరున ఏడుపు లంకించు కు ్నడు అవధానులుగారు.

ఏదో చెప్పబోతున్నాడు. కాని దుఃఖంలో దిగ మింగుడై పోతో ది.

యస్సైయ్‌కి ఒళ్ళు మండి ది.

"ఇదిగో శాస్త్రులూ, చెప్పయి నా ఏడు, ఏడ్చయినా చెప్పు!" గర్జించాడ .

ఉలిక్కిపడ్డాడు అవధాను .

"సర్వం పో యింది యిన్‌స్పెక్టర్ గారూ, సర్వం పో యింది. ఇంటి దగ్గర మా అమ్మా చావు బ్రతుకుల మధ్య వుంది."

ఎలాగో ప్రయత్నం చే గొణగ గలిగాడు.

"మీ అమ్మాయి చావు బతుకుల మధ్య వుంటే మేం ఏం చె య్యగలం? హాస్పటల్‌కు తీసుకువెళ్ళ చికిత్స చేయించు వెళ్ళు!"

"అది కాదుసార్, ...నా బ్రీఫ్‌కేస్..."

ఇంకా ఏదో చెప్పబోతుం గానే అడ్డు తగిలాడు యస్సైయ్. "నాలుగు దర్భలూ, ఓ అంగవస్త్రమూ చేతి సంచీలో వేసుకుని, పిఠాపురం పాదగయ, రాజమండ్రీ కోటి లింగాలూ లాంటి చోట్ల ప్రొద్దస్తమానూ అపరకర్మలు చేయిస్తూ కాలక్షేపం చేసే నీలాంటి శాస్త్రులుకు బ్రీఫ్ కేస్‌తో పనేముంది!?" తన సహజ కంటకధోరణిలో కసిరి కొట్టి, "ఫోర్ ఫార్టీ!... యిదుగో యీ శాస్త్రులు ఏదో వాగుతున్నాడు. రిపోర్ట్ రాయించి పుచ్చుకు పంపించు" అని ఆదేశించాడు.

"వుట్టి చేతులూపుకుంటూ, యిహ కొండకేమి వెళ్ళనూ? వెళ్ళి మాత్రం ప్రయోజనం ఏమిటి?"

నీరు-గారి పోతూ, యింటి ముఖం పట్టి రైలెక్కాడు అవధానులుగారు.

* * *

"ఏమేవ్!... ఏమేవ్!!"

అరుగుమీద చాపవేసుకూర్చున్న అవధానులుగారు వంటింటి వైపులోపలికి తొంగి చూస్తూ గావు కేకపెట్టాడు.

హడలిచస్తూ వచ్చింది ఆండాళ్ళమ్మగారు.

"చూశావుటే యీ వార్త—ఈనాడు ప్యాపర్లో పడింది!" హుషారుగా అన్నాడు అవధానులుగారు.

"వార్తా!?.... ఏమిటి!?" ఆశ్చర్యంగా అడిగింది ఆండాళ్ళమ్మగారు.

"మన బ్రీఫ్ కేస్ పోయిందనుకున్నామా?, కాని పోలేదే. అది చేరవలసిన చోటుకే చేరింది!"

"ఏమిటండీ మీరంటున్నది? బ్రీఫ్‌కేస్. మూడునాలుగు వందల ఖరీదు చేసేది ఒకసారి పోవటం ఏమిటి?... అది చేరవలసినచోటుకే చేరటం ఏమిటి!?" అయోమయంగా, ఆశ్చర్యంగా అడిగింది ఆండాళ్ళమ్మగారు.

"ఇదిగో చూడు, నా మాట అబద్ధమేమో.

పేపర్లో పడ్డ వార్తను యధాతధంగా చదివి వినిపించాడు.

"స్వామివారి హుండీలో, ఎవరో భక్తుడు ఒక వి.ఐ.పి. బ్రీఫ్ కేసును పడవేశాడు. అది తెరచి చూడగా, అందులో ఒక మీటరు పొడువుగల వాల్జడ, విఘ్నేశ్వరుడి బియ్యం, వున్నాయ్".

ఆండాళ్ళమ్మ మొహం చేట పెయ్యంతయింది!

# సంకల్పం

భారతి నా అమ్మణ్ణి
నేను భారతీయుణ్ణి
ఔతాను ఆదర్శ పౌరుణ్ణి

ఒకటే నా భారతజాతి
ఒకటే నా భారత నీతి
ఔతాను నేను మంచి గంధం
అదేనాకు అందం, ఆనందం

చెప్పుకుందాం ఈ సంకల్పం
నిండుమనసుతో
తెచ్చుకుందాం శ్రేయో రాజ్యం
సమైక్య కృషితో
కోరుకుందాం - విశ్వోదయం
సహృదయంతో
చెప్పుకుందాం ఈ సంకల్పం
నిండు మనసుతో
'ఒకటే నా భారత జాతి'
ఒకటే నా భారత నీతి
ఔతాను నేను మంచి గంధం
అదే నాకు అందం, ఆనందం.

— చిత్రకవి ఆత్రేయ —

మీ మాపై కోడలేనని
పరిచయం చెయ్యటం మానేస్తారా!?

